
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
శనివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 30.8 । కనిష్ఠం 19.6



'సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి'

లింగంపేట, ఫిబ్రవరి 10 : గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ జయంతి ఈనెల 15న ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని లింగంపేట బంజారా నాయకులు డిమాండ్ చేశారు. సేవాలాల్ జయంతిని ప్రతీ తండాలో ఘనంగా జరుపుకోవాలని వారు గిజనులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల బంజారా సంఘం అధ్యక్షుడు గన్ను నాయక్, జనరల్ సక్రెటరీ విఠల్, దేశ్యా, సక్రునాయక్, ఈశ్వర్, రవీందర్‌లతో పాటు గిరిజనులు ఉన్నారు.



సంచరిస్తున్న.. దొంగల ముఠా!

- జిల్లాలో వరుసగా బైక్‌ల చోరీ
- గ్రామాల్లో అనుమానిత వాహనాలు, వ్యక్తులు
- జాతీయ రహదారి పక్కన ఉన్న దుకాణాలను గుల్ల చేస్తున్న వైనం
- భయాందోళనకు గురవుతున్న ప్రజలు

భిక్కనూరు, ఫిబ్రవరి 10: ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా చిన్నపిల్లలు కిడ్నాప్‌కు గురవుతున్నట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో మండలంలో కొత్త వ్యక్తులు కనిపిస్తే చాలు ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. భిక్కనూరు మండల కేంద్రంతో పాటుగా మండలంలోని ఆయా గ్రామాల్లో గత కొన్ని రోజులుగా అనుమానిత వాహనాలు, వ్యక్తులు సంచరిస్తున్నారు. ఎవరు ఎక్కడి నుంచి వస్తున్నారో, ఎక్కడ ఉంటున్నారో, ఎక్కడికి వెళ్తున్నారో తెలియని పరిస్థితి. గత నెల రోజుల వ్యవధిలో భిక్కనూరు మండలంలో పదుల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు చోరీకి గురయ్యాయి. దీనికి తోడు గత కొన్ని రోజులుగా జాతీయ రహదారి పక్కన రాత్రి వేళల్లో పలువురు యువకులపై మాస్క్ ధరించిన కొందరు భౌతికంగా దాడులు చేసి తీవ్రంగా కొట్టి గాయపరిచిన సంఘటనలు, జాతీయ రహదారి పక్కన ఉన్న దుకాణాల్లో చోరీ జరుగుతున్న సంఘటన నిత్యకృత్యమయ్యాయి. ఇలాంటి వరుస సంఘటనలు చూస్తుంటే భిక్కనూరులో దొంగల ముఠా సంచరిస్తున్నట్లు మండల ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

పదుల సంఖ్యలో ద్విచక్ర వాహనాల చోరీ

భిక్కనూరు మండల వ్యాప్తంగా గత నెల రోజుల వ్యవధిలో పదుల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు చోరీకి గురయ్యాయి. దొంగలు ద్విచక్ర వాహనాలను చాకచాక్యంగా దొంగిలిస్తున్నారు. ఇళ్ల ముందు పార్క్ చేసిన ద్విచక్ర వాహనాలను రాత్రి వేళల్లో అపహరించడంతో పాటుగా నిత్యం జనాలతో రద్దీగా ఉండే ప్రదేశాల నుంచి ద్విచక్ర వాహనాలను పగలు సమయంలోనే చాకచక్యంగా ఎత్తుకెళ్తున్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ద్విచక్ర వాహనాల చోరీ జరగకుండా రాత్రి వేళల్లో యువకులు గస్తీ కాస్తున్నారు.

జాతీయ రహదారి పక్కన ఉన్న దుకాణాలను గుల్ల చేస్తున్నవైనం

భిక్కనూరు మండలంలోని జాతీయ రహదారి పక్కన ఉండే దుకాణాలను టార్గెట్ చేసుకుని దొంగలు చెలరేగిపోతున్నారు. ఇటీవల భిక్కనూరు మండలంలోని గురుకుల పాఠశాల సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న మార్వాడి ఆటో మొబైల్, జనరల్ దుకాణ ంలోకి దొంగలు చొరబడి రూ.లక్షా 80 వేలను, సెల్ ఫోన్‌ను చోరీ చేసి ఎత్తుకెళ్లారు. దుకాణంలో చోరీ చేసే సమయంలో సీసీ కెమెరాల్లో వారి ముఖాలు పడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. చోరీ జరిగిన సమయంలో దుకాణం ఎదుటే దుకాణ యజమాని నిద్రిస్తున్న అతడికి చిన్న శబ్దం కూడా రాకపోవడం విశేషం. ఉదయం నిద్రలేచి దుకాణంలో గల్లా చూసుకునేంత వరకు కూడా దొంగతనం జరిగిన విషయం దుకాణ యజమానికి తెలియలేదంటే వారు వచ్చిన దొంగలు ఎంతటి నైపుణ్యకారులో అర్థమవుతోంది.

ముసుగు ధరించి యువకులపై దాడులు

జాతీయ రహదారి పక్కన, వెంచర్లలో రాత్రి సమయాల్లో ఎవరైనా మద్యం తాగి వారిపై ముసుగు ధరించిన వారు కర్రలతో దాడి చేస్తూ తీవ్రంగా గాయపర్చుతున్న సంఘటనలు భిక్కనూరు మండలంలో చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల భిక్కనూరు డబుల్ బెడ్‌రూం ఇళ్ల వెనుకాల ఉన్న వెంచర్‌లో రాత్రి 10 గంటల సమ యంలో మద్యం తాగి ఇద్దరు యువకుల వద్దకు ముసుగు ధరించిన ఇద్దరు ఆకస్మాత్తుగా వచ్చి తీవ్రంగా దాడి చేసి గాయపరిచారు. వారు తేరుకునేలోపే అక్కడి నుంచి పరారయ్యారు. బస్వాపూర్ గ్రామ శివారులో పెద్దమల్లారెడ్డి ఎక్స్‌రోడ్డులో కొన్ని రోజుల క్రితం రాత్రి సమయంలో పుట్టిన రోజు వేడుకలు చేస్తున్న నలుగురు యువకుల వద్దకు మంకీ క్యాప్‌లు ధరించిన ముగ్గురు వచ్చి తీవ్రంగా గాయపరిచి వారి వద్ద నుంచి మద్యం, కొంత నగదు, సెల్‌ఫోన్‌ను ఎత్తుకెళ్లారు. వారు అక్కడి నుంచి పారిపోయిన వెంటనే స్నేహితులకు సమాచారం ఇవ్వగా వారచ్చి ఎక్కడ వెతికినా దొంగల ఆచూకీ లభించలేదు.



కామారెడ్డిలో ఇటీవల పట్టుబడిన ద్విచక్ర వాహనాలను పరిశీలిస్తున్న ఎస్పీ సింధూ శర్మ



భిక్కనూరు హైవేపై చోరీకి గురైనా దుకాణం

నిద్రావస్థలో నిఘా నేత్రాలు

భిక్కనూరు మండలంతో పాటుగా మండలంలోని అన్ని గ్రామాల్లో గతంలో సీఐగా పని చేసిన శ్రీధర్‌కుమార్ ప్రత్యేకంగా కృషి చేసి రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా సీసీ కెమెరాలను ఆయా గ్రామస్థులు, దాతల సహాయంతో ఏర్పాటు చేశారు. కొన్ని నెలల పాటు సీసీ కెమెరాలు సక్రమంగా నడిచినా రానురాను గ్రామాల్లో కోతుల బెడదతో, కరెంట్ కష్టాలు, తదితర సమస్యలతో పని చేయకుండా పోయాయి. సీసీ కెమెరాలు పని చేసినన్ని రోజులు భిక్కనూరు మండలంలో దొంగతనాలు తగ్గుముఖం పట్టాయి. గ్రామాల్లో తిరిగి సీసీ కెమెరాలను పునరుద్ధరించాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

భయాందోళనకు గురవుతున్న ప్రజలు

మండలంలో అనుమానిత వ్యక్తులు, వాహనాలు తిరగడం, వరుసగా ద్విచక్ర వాహనాలు చోరీకి గురవుతుండటం, దొంగతనాలు జరుగుతుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇటీవల చిన్న పిల్లల కిడ్నాప్ సంఘటనలు వాటికి సంబంధించి వార్తలు వాట్సప్, ఫేస్‌బుక్‌లలో విస్తృతంగా చక్కర్లు కొట్టడంతో గ్రామాల్లో తల్లిదండ్రులు వారి పిల్లలను పాఠశాలలకు, కిరాణ దుకాణాలకు పంపాలన్నా జంకుతున్న పరిస్థితి ఉంది. ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను ఎక్కువగా తల్లిదండ్రులే ఉదయం వదిలి రావడంతో సాయంత్రం వారే తీసుకువస్తున్నారంటే పిరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఉమ్మడి జిల్లాలో తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్ల బదిలీలు

- ఇతర జిల్లాల నుంచి జిల్లాకు బదిలీపై రానున్న ఆయా శాఖల అధికారులు
- కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చర్యలు

నిజామాబాద్, ఫిబ్రవరి10 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పని చేస్తున్న తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లను బదిలీ చేశారు. మల్టీజోన్ పరిధిలో వారిని నియమించారు. ఇతర జిల్లాల్లో పని చేస్తున్న తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లను జిల్లాకు బదిలీ చేశారు. ఈ మేరకు లాండ్ రెవెన్యూ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వులను జారీ చేశారు. బదిలీ అయిన తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు వెంటనే విధుల్లో చేరాలని ఆదేశాలు ఇచ్చారు. దీర్ఘకాలికంగా జిల్లా కలెక్టరేట్‌లో పని చేస్తున్న సూపరింటెండెంట్‌లను కూడా ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. నిజామాబాద్ జిల్లాలో డొంకేశ్వర్ తహసీల్దార్‌గా పని చేస్తున్న రాములును నిజామాబాద్ కలెక్టరేట్‌కు బదిలీ చేశారు. మోపాల్ తహసీల్దార్ ఖాజామోయినుద్దీన్, రెంజల్ తహసీల్దార్ టి. రాంచందర్‌లను కలెక్టరేట్‌కు బదిలీ చేశారు. డిచ్‌పల్లి తహసీల్దార్ రాజేందర్‌ను కలెక్టరేట్‌కు బదిలీ చేశారు. ఆర్మూర్ ఆర్డీవో కార్యాలయంలో పని చేస్తున్న యల్.ప్రవీణ్‌ను కామారెడ్డికి బదిలీ చేశారు. నిజామాబాద్ ఆర్డీవో కార్యాలయంలో పని చేస్తున్న కె.సతీష్‌ను కామారెడ్డికి, జిల్లా కలెక్టరేట్‌లో పని చేస్తున్న సూపరింటెండెంట్ ఎస్‌ఏ రషీద్‌ను జిల్లా కలెక్టరేట్‌లో పని చేస్తున్న సూపరింటెండెంట్ వేణుగోపాల్‌ను కామారెడ్డికి బదిలీ చేశారు. వీరు వెంటనే విధుల్లో చేరాలని ఆదేశాలు ఇచ్చారు. మల్టీజోన్‌లో పనిచేస్తున్న తహసీల్దార్లను జిల్లాకు బదిలీ చేశారు. నిర్మల్ జిల్లా లక్ష్మణచాందలో పనిచేస్తున్న కె.సరిత, దిలావర్‌పూర్‌లో పని చేస్తున్న డి.సరిత, నిర్మల్ కలెక్టరేట్‌లో పని చేస్తున్న కె.గజానన్, డి. కిరణ్మయిలను జిల్లాకు బదిలీచేశారు. కామారెడ్డి జిల్లా తాడ్వాయిలో పని చేస్తున్న తహసీల్దార్ జి.సునీతను జిల్లాకు బదిలీ చేశారు. వీరు వెంటనే విధుల్లో చేరాలని ఆదేశాలు ఇచ్చారు. జోన్-1లో పని చేస్తున్న డిప్యూటీ తహసీల్దార్లను కూడా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బదిలీ చేశారు. ఆర్మూర్ మండలంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పని చేస్తున్న విజయకాంత్‌రావును ఆదిలాబాద్‌కు, అదే మండలంలో పని చేస్తున్న ఖాజా అబ్దుల్ మాజీద్‌ను జగిత్యాలకు, బోధన్ మండలంలో పని చేస్తున్న రాజశేఖర్‌ను జగిత్యాలకు, నవీపేట మండలంలో పని చేస్తున్న అబ్దుల్ అజీజ్‌ను నిర్మల్‌కు, నిజామాబాద్ సౌత్‌లో పని చేస్తున్న దీపారాణిని నిర్మల్‌కు, నిజామాబాద్ నార్త్‌లో పనిచేస్తున్న కార్తిక్ రెడ్డి జగిత్యాలకు, నిజామాబాద్ సౌత్‌లో పని చేస్తున్న వినోద్ కుమార్‌ను జగిత్యాలకు, నిజామాబాద్ రూరల్‌లో పని చేస్తున్న రంజిత్‌కుమార్‌ను నిర్మల్‌కు, మోపాల్ మండలంలో పని చేస్తున్న మునీరుద్దీన్‌ను నిర్మల్‌కు బదిలీ చేశారు. ఇతర జిల్లాల్లో పని చేస్తున్న డిప్యూటీ తహసీల్దార్లను జిల్లాకు బదిలీ చేశారు. ఆదిలాబాద్ మండలంలో పని చేస్తున్న ఈదర జగదీశ్వరీ, లక్ష్మణచాంద మండలంలో పని చేస్తున్న వి.గంగాధర్, దస్తూరాబాద్‌లో పని చేస్తున్న తెలంగాణరావు, నిర్మల్‌లో పని చేస్తున్న ప్రకాష్, బాబుసింగ్, జగిత్యాలలో పని చేస్తున్న హరీష్ కుమార్‌ను, జగిత్యాల రూరల్ మండలంలో పని చేస్తున్న వినయ్ సాగర్, పెగడపల్లిలో పని చేస్తున్న విష్ణువర్ధన్, బీర్పూర్ మండలంలో పనిచేస్తున్న కె.పద్మను నిజామాబాద్‌కు బదిలీ చేశారు. వీరిని వెంటనే విధుల్లో చేరాలని ఆదేశాలు ఇచ్చారు. జిల్లాలో మూడేళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న వారిని ఇతర జిల్లాలకు బదిలీ చేశారు.

కోటలో ఘనంగా ఉర్దూ సాహితీ సమ్మేళనం

దోమకొండ, ఫిబ్రవరి 10: మండల కేంద్రంలోని గడికోటలో శనివారం రాష్ట్రస్థాయి ఉర్దూ సాహితీ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి చీఫ్ గెస్ట్‌గా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ హాజరై మాట్లాడారు. కవుల సమ్మేళనం ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి కవులను, మేధావులను ఒకే చోటకు చేర్చి ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమానికి కృషి చేసిన కామినేని అనిల్ కుమార్, శోభనలను అభినందించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కవులు తమ సాహిత్యాన్ని వివరించారు. వారు రాసిన పుస్తకాలను చదివి వినిపించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్లపు అంజలి, శ్రీనివాస్, వివిధ ప్రాంతాల నుంచి హాజరైన కవులు, కోట మేనేజర్ బాబ్జి, నర్సింహరావు, మనోజ్ కుమార్, గణేష్, లచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి. పాటిల్

బడ్జెట్‌పై మిశ్రమ స్పందన

- బడ్జెట్‌లో ఆరు గ్యారెంటీ పథకాలకు మొదటి ప్రాధాన్యత
- అభివృద్ధి, వ్యవసాయానికి ఆశించిన మేర నిధులు
- ప్రజా సంక్షేమ బడ్జెట్ అంటున్న అధికార పార్టీ
- ఆరు గ్యారెంటీలకు రూ.53,196 కోట్లు
- అంకెల బడ్జెట్‌గా పేర్కొంటున్న ప్రతిపక్షాలు
- బడ్జెట్‌లో కేటాయిస్తున్నారే తప్ప అమలు చేయడం లేదు

కామారెడ్డి, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం మొదటిసారిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీ పథకాలు, రైతు రుణమాఫీ లాంటి ప్రధానంగా సంక్షేమ పథకాలనే లక్ష్యంగా పెట్టుకుని బడ్జెట్‌ను రూపొందించి వాటికి ప్రాధాన్యత ఇస్తూ ఎక్కువ నిధులను కేటాయించినట్లు తెలుస్తోంది. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మెజార్టీ ఎంపీ సీట్లను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా సంక్షేమ పథకాలకే పెద్దపీట వేస్తు బడ్జెట్‌ను రూపొందించారు. రాష్ట్రం ఏర్పడ్డాక పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం, మొదటిసారిగా రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన 2024-25 ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ప్రధానంగా గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ సహకారానికి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజల సంక్షేమానికి ఈ బడ్జెట్‌లో వేల కోట్ల నిధులను కేటాయించారని అధికార పార్టీ నేతలు అభిప్రాయ పడుతున్నారు. అదే విధంగా నీటి పారుదల, విద్య వైద్యానికి పెద్దపీట వేస్తూ అధిక మొత్తంలోనే నిధులు కేటాయించినట్లు తెలుస్తోంది. మంత్రి ప్రవేశ పెట్టిన బడ్జెట్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉందని అధికార పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. ఈ బడ్జెట్ వచ్చే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రవేశపెట్టినట్లు ఉందని ప్రజలను ఆకర్షించేందుకే అంకెల బడ్జెట్ తప్ప ఏ ఒక్క వర్గానికి న్యాయం చేయదని ప్రతిపక్ష పార్టీల నేతలు మండిపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై ప్రతిపక్ష, అధికార పార్టీల నుంచి బిన్నాభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ నిధులు జిల్లాలోని అభివృద్ధికి, ప్రాజెక్టుల పనులకు సంక్షేమానికి ఎంత మేరకు వస్తాయో వేచి చూడాలి.

ఆరు గ్యారెంటీలకే మొదటి ప్రాధాన్యత

అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అధికారమే లక్ష్యంగా ప్రజలకు పలు హామీల వర్షం కురిపించిన విషయం తెలిసిందే. ప్రధానంగా ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలతో కాంగ్రెస్ ఎన్నికల కథన రంగంలోకి దూకింది. రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇల్లు, యువ వికాస్, చేయూత, మహాలక్ష్మీ, రైతుభరోసా, గృహజ్యోతి, సబ్సిడీ సిలిండర్ లాంటి పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చింది. ఇందులో ఇప్పటికే రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహిళలకు ఉచిత బస్సు అమలు చేస్తోంది. మరో రెండు పథకాలైన గృహజ్యోతి సబ్సిడీ సిలిండర్‌ను అమలులోకి తీసుకువచ్చేందుకు కసరత్తు చేస్తోంది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టిన ఓట్‌ఆన్ బడ్జెట్‌లో ఈ ఆరు గ్యారెంటీ పథకాలకే మొదటి ప్రాధాన్యత ఇచ్చింది. ఈ ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు రూ.53,196 కోట్ల నిధులను కేటాయించారు. ఈ నిధులను బట్టి చూస్తే ఈ ఆరుస్కీంలను అమలు చేసేందుకు కాంగ్రెస్ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. గృహజ్యోతికి రూ.2418 కోట్లు కేటాయించారు. అదేవిధంగా ఎస్‌సీ, ఎస్‌టీ, మైనార్టీ, బీసీ సంక్షేమాలకు సైతం వేల కోట్లలోనే నిధులు కేటాయించారు. ఎస్‌సీ సంక్షేమానికి రూ.21,874 కోట్లు, ఎస్‌టీ సంక్షేమానికి రూ.13,013 కోట్లు, మైనార్టీ సంక్షేమానికి రూ.2262కోట్లు, బీసీ సంక్షేమానికి రూ.8వేల కోట్లు కేటాయించారు. వ్యవసాయరంగానికి రూ.19,746 కోట్లు కేటాయించారు. రూ.2 లక్షల రైతు రుణమాఫీకి కార్యాచరణను రూపొందిస్తున్నామని త్వరలోనే రుణమాఫీ చేపడుతామని, రైతుభరోసా కింద బోనస్ ఇస్తామని మంత్రి అసెంబ్లీలో ప్రకటించారు. అదేవిధంగా రైతుబంధు కింద అర్హులైన రైతులకు ఎకరాన రూ.15 వేలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని కౌలు రైతులకు కూడా సహాయం అందించడానికి మార్గదర్శకాలు సిద్ధం చేస్తున్నామన్నారు.

బడ్జెట్‌పై ప్రతి పక్షాల పెదవి విరుపు

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఓట్‌ఆన్ అకౌంట్ బడ్జెట్‌పై జిల్లాలోని ప్రతిపక్ష పార్టీల నేతలు పెదవి విరుస్తున్నారు. మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన రూ.2.75 లక్షల బడ్జెట్‌ను, అంకెలకే పరిమితం కానుందని రాష్ట్ర అభివృద్ధికి గాని, ప్రజల సంక్షేమానికి ఉపయోగపడదని ప్రతిపక్షాల పార్టీల నాయకులు పేర్కొంటున్నారు. సంక్షేమానికి ఆశించిన మేర నిధులు కేటాయించలేదని దీంతో పాటు వ్యవసాయ రంగానికి, రైతుల రుణమాఫీకి పెద్ద మొత్తంలో నిధులను ఈ బడ్జెట్‌లో పెట్టలేకపోయారు. ఎన్నో సంవత్సరాల నుంచి నీటి ప్రాజెక్టులు, ఎత్తిపోతలు, పెండింగ్‌లో ఉన్నాయని, వాటికి కూడా పూర్తిస్థాయిలో నిధులను కేటాయించలేకపోయిందని మండి పడుతున్నారు.

కాంగ్రెస్ ప్రచారానికే నిధులు కేటాయించినట్లు ఉంది

- ముజిబొద్దీన్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు



రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కాంగ్రెస్ తన ప్రచారం కోసం నిధులు ఎక్కువగా కేటాయించుకున్నట్లు ఉంది. కాంగ్రెస్‌కు చెందిన ఆరు గ్యారెంటీలకే అధిక ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్‌ను రూపొందించారు. ఇతర వర్గాలకు, సంక్షేమ పథకాలకు, అభివృద్ధికి చెప్పుకోదగ్గ నిధులను కేటాయించలేదు. వ్యవసాయాన్ని, యువతకు ప్రాధాన్యత ఇవ్వలేదు.

పేద ప్రజల బడ్జెట్

- షబ్బీర్‌అలీ, ప్రభుత్వ సలహాదారుడు, కామారెడ్డి



కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వం. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తున్న ఆరు గ్యారెంటీలను అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం. ఇందులో భాగంగానే అధిక నిధులు కేటాయించింది. ఈ బడ్జెట్ పేద ప్రజల బడ్జెట్ పేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని బడ్జెట్‌ను రూపొందించాం.

అంకెల బడ్జెట్

- వెంకట రమణారెడ్డి, ఎమ్మెల్యే కామారెడ్డి



అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ అంకెలకు, పేపర్లకు మాత్రమే పరిమితం అవుతుంది. ప్రతిఏటా లక్షల కోట్లలో బడ్జెట్ ప్రవేశపెడుతున్న వాటిని పూర్తిస్థాయిలో ఖర్చుపెట్టడం లేదు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన బడ్జెట్ మాటలు కోటలు దాటుతున్నట్లు ఉంది. బడ్జెట్‌లో కేటాయించిన పూర్తిస్థాయిలో నిధులను ఖర్చుపెట్టాలి.

జడ్పీ ఆర్థిక ప్రణాళికపై ఏకగ్రీవ తీర్మానం



జడ్పీ సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 10: వచ్చే ఆర్థిక సంవత్సరంలో 15వ ఆర్థిక సంఘం నిధుల కింద చేపట్టాల్సిన పనులపై రూపొందించిన ఆర్థిక ప్రణాళికను సభ ఏకగ్రీవంగా తీర్మానించిందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో 2024-25 సంవత్సరంలో 15వ ఆర్థిక సంఘం కింద వచ్చి 2 కోట్ల 90లక్షల 4వేలతో చేపట్టాల్సిన పనులపై కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సమక్షంలో జిల్లా పరిషత్ ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులలో 60 శాతం టైడ్ గ్రాంట్‌గా 1కోటి 70లక్షల 2 వేలతో పారిశుధ్యం, మంచి నీటి పనులు చేపట్టుటకు సభ తీర్మానించిందని తెలిపారు. అదేవిధంగా 40 శాతం అన్‌టైడ్ గ్రాంట్ కింద కోటి 16లక్షల 2వేలతో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, గ్రంథాలయాలు, శౌచలయాలు, కిచెన్‌షెడ్లు, ఆర్‌ఓ ప్లాంట్లు, సీసీరోడ్ల వంటి పనులు చేపట్టుటకు జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ ప్రతిపాదిస్తూ తీర్మానం ప్రవేశపెట్టగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

A VI ANAND FANTASY
From the Director of
ఈనెల 16న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC సంగీత 70 - ఆర్.సి.పురం | SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
ముక్త 35 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్	నర్తకి 70 ఎ/సి - అల్వాల్
తారకరామ 70 ఎ/సి-కాచిగూడ	వైజయంతి 70 ఎ/సి - నాచారం
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి	BR హైటెక్ - మాదాపూర్
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	శ్రీ రమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ	ముకుంద్ 70 - మేడ్చల్
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ	

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మదీనగూడ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	నెక్లెస్ సత్వ - కవాడిగూడ	సినిమాస్ - బాలానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	సినిమాస్ - చందానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి

వరంగల్ · ఖమ్మం · కరీంనగర్ · నిజామాబాద్ · మహబూబ్‌నగర్ · నల్గొండ · ఆదిలాబాద్ · మెదక్ · రంగారెడ్డి · రాయచూర్

BLASTING BLOCKBUSTER **నేడే చూడండి**



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
(టికెట్ ధర : 150/- 110/- 50/-

అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి (టికెట్ ధర : 150/- 100/-) 11.30,2.30,6.30,9.30	తారకరామ 70ఎంఎం - కాచిగూడ (టికెట్ ధర : 225/-150/- 50/-) 11.15,2.15,6.00,9.00

ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ (టికెట్ ధర : 175/- 110/- 50/-) 2.30,9.30	SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.30,2.30,6.30,9.30	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.15,2.30,6.15,9.45
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ (టికెట్ ధర : 200/-) 8.00,9.00,11.00,12.00, 2.00,5.00,5.20,8.00,11.00	జిఎస్ఎమ్ - మదీనగూడ (టికెట్ ధర : 200/- 250/-) 9.30,12.00,12.50,4.10, 6.40,7.30,10.00,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.15,4.30,7.45,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి (టికెట్ ధర : 295/- 350/-) 9.30,12.45,3.55,7.05,10.15	నెక్లెస్ సత్వ - కవాడిగూడ (టికెట్ ధర : 200/- 250/-) 9.30,12.50,4.10,6.40,7.30,10.00,10.50	సినిమాస్ - బాలానగర్ (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.15,4.30,7.45,11.00
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.00,3.40,4.20,7.40,11.00	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ (టికెట్ ధర : 200/- 250/-) 9.30,12.40,4.10,4.40,7.30,10.50	సినిమాస్ - చందానగర్ (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.15,4.30,7.45,11.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి (టికెట్ ధర : 200/- 250/-) 9.50,12.05,1.00,2.50,4.20, 7.00,7.40,10.20,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి (టికెట్ ధర : 200/- 250/-) 9.45,1.05,4.25,7.45,11.05	లక్ష్మీనరసింహ - మియాపూర్ (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.15,4.30,7.45,11.00

TRUE LOVE TRUE HIT **నేడే చూడండి**




(టికెట్ ధర : 110/- 80/- 50/-

సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.00
తాళ్లూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 11.00,6.00

మల్టీప్లెక్స్ టికెట్ ధర : 150/-

ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.35,1.50,4.50	ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి 1.15,10.50	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.30,11.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.45,5.45,11.00	అట్రియమ్ - గచ్చిబౌలి 1.10,7.45	టివోలి - సికింద్రాబాద్ 1.50,7.50
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.05,4.20	ఎస్2 సోమ - మల్లాపూర్ 1.15,11.00	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.50,7.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.10,10.40	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00,4.20	సినీ ప్లానెట్ - కొంపల్లి 1.45,4.40
జిఎస్ఎమ్ - మదీనగూడ 3.50,10.30	సినిమాస్ - బాలానగర్ 2.00,4.20	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,7.30



MUKTA A2 CINEMAS — RAMAKRISHNA GLITTERATI
AMB CINEMAS GACHHIBOWLI | PRASADS MULTIPLEX NTR GARDENS
PVR INOX — CYBERABAD INORBIT MALL - MADHAPUR | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | NEXT GALLERIA MALL - PANJAGUTTA | IRRAM MANZIL | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | RK MALL - BANJARA HILLS | ATRIUM MALL - GACHIBOWLI | PRESTON PRIME - GACHIBOWLI | S2 CINEMAS - MALLAPUR | GVK ONE - BANJARA HILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | SATTVA NECKLACE MALL - KAVADIGUDA | ASHOKA - KUKATPALLI |
Cinépolis — LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL
MIRAJ CINEMAS — SHALINI SIVANI - DSKN | BALANAGAR | CHNADRA NAGAR | MIYAPUR | MALKAJGIRI
ASIAN CINEMAS — CINE PLANET - KOMPALLY | M CUBE MALL - ATTAPUR | | AAA CINEMAS AMEERPET
MOVIE TIME — GACHHIBOWLI | AMEERPET | SKY MALL SANATH NAGAR | TIVOLI SECUNDERABAD
INDRA — VENKATARAMANA COMPLEX - KACHIGUDA | MOVIE MAX AMR MALL - MOULALI
PRIYA THEATRE MALLAPALLI | METRO THEATRE BAHADURPURA | SAI RAJA MUSHEERABAD


వాలెంటైన్స్ డే శుభాకాంక్షలతో
ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.05,4.00,7.15	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45,1.55,7.30	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి / ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా 1.30,7.40	షా షహెన్‌షా - చింతల్ 11.15,6.15
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.15,1.25,7.30	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,1.30,7.35	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.20,2.45,6.20,9.35
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.35,4.40,7.45,10.50	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.35,4.40,7.25	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.00,1.10,7.25
సినీ ప్లానెట్ - కొంపల్లి		
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,6.30	స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,6.00	లక్ష్మి 70ఎంఎం - కర్మన్‌ఘాట్
మెగా 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్	తారకరామ ఎ/సి - కాచిగూడ 8.00,11.15	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 6.00pm
కోణార్క్ 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్		మహాలక్ష్మి 70ఎంఎం - కొత్తపేట 11.15,6.15
BR హైటెక్ 70 - మాదాపూర్		

జెమిని ఎ/సి - వరంగల్ | శ్రీదేవి ఎ/సి - హన్మకొండ | తిరుమల - మహబూబ్‌నగర్ | గీతా 70 - నిజామాబాద్

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల




శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మదీనగూడ	సినిమాస్ - బాలానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	నెక్లెస్ సత్వ - కవాడిగూడ	సినిమాస్ - చందానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
గలేరియా - పంజాగుట్ట	మంత్రామాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట

ఈనెల 16న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	నెక్లెస్ సత్వ - కవాడిగూడ	సినిమాస్ - బాలానగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	సినిమాస్ - చందానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆర్.కె. - బంజారాహిల్స్	మంత్రామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
గలేరియా - పంజాగుట్ట	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
బిగ్ బజార్ - హైటెక్‌సిటీ	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	స్కై మాల్ - సనత్‌నగర్
పివిఆర్ - ఎర్రమంజిల్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	టివోలి - సికింద్రాబాద్

16న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి



నవీపేటలో సీఐటీయూ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

నవీపేట,ఫిబ్రవరి10: ఈ నెల 16న జరిగే దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నాయక్‌వాడి శ్రీనివాస్ కోరారు. శనివారం నవీపేట గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సమ్మెకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా ఈ దేశవ్యాప్త సమ్మె చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమ ంలో ఆంజనేయులు, దేవకి, రాధ, తదితరులున్నారు.

దేశ వ్యాప్త కార్మిక సమ్మెకు టీయూ ఔట్ సోర్సింగ్ మద్దతు

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 10: కార్మికుల సంక్షేమం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక వైఖరికి నిరసనగా ఈ నెల 16న జరిగే దేశ వ్యాప్త సమ్మెకు తెలంగాణ యూనివర్సిటీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు మద్దతు తెలిపారు. శనివారం వర్సిటీ కళాశాల ఎదుట ఐఎఫ్‌టీయూ నాయకులతో కలిసి వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ.. సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ఔట్ సోర్సింగ్ పేరుతో 17ఏళ్లుగా తాము శ్రమ దోపిడీకి గురి అవుతున్నామని టీయూ ఔట్ సోర్సిం గ్ ప్రతినిధి వర్సిటీ యూనియన్ సెక్రటరీ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. 16న దేశ వ్యాప్తంగా జరిగే కార్మి కుల సమ్మెకు అన్ని వర్గాలు మద్దతుతెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు శివకుమార్,ఔట్ సోర్సింగ్ సిబ్బంది మధులిక, సురేశ్, రవీందర్ నాయక్, బబ్లూ, నవ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: ఈనెల 16న జరిగే దేశ వ్యాప్త కార్మికుల సమ్మెను విజయవం తం చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూని యన్ ప్రతినిధులు కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్క రించి వారిని పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వా లని ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు జేపీ గంగాధర్, నాయకులు ఖాజమైనుద్దీన్, ఐఎఫ్‌టీయూ నాయకులు భూమన్న పాల్గొన్నారు.

గంగపుత్ర సంఘ కార్యవర్గ ఎన్నిక

ఇందల్‌వాయి, ఫిబ్రవరి 10 :మండల గంగపుత్ర సంఘ నూతన కార్యవర్గాన్ని శనివారం మండల సంఘం ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎల్లా రెడ్డిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా ప్రవీణ్ గౌరారం, స్వామి సిర్నాపల్లి, కార్యదర్శిగా హన్మంతు ఇందల్‌వాయి, కోశాధికారిగా బైసాగంగాధర్ ఇందల్‌వాయిలను ఎన్నుకోవడం జరిగింద న్నారు.

స్వామినాథన్ సిఫారస్‌లను అమలు చేయాలి

● కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి



కమ్మర్‌పల్లిలో మాట్లాడుతున్న కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి

కమ్మర్‌పల్లి, ఫిబ్రవరి 10: కేంద్ర ప్రభుత్వం ముగ్గురు మేధావులు, రాజనీతిజ్ఞులు దివంగత మాజీ ప్రధానులు పి.వి.నరసింహరావు, చరణ్ సింగ్, హరితవిప్లవ పితామహుడు ఎం.ఎస్. స్వామినాథన్‌లకు అత్యున్నత పౌరపురస్కారం భారతరత్న ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని వీరిని ఆలస్యంగానైన గుర్తించడం హర్షదాయక మని కాని రైతుల శ్రేయస్సును కోరుతూ స్వామినాథన్ చేసిన సిఫారస్‌లను ప్రభుత్వం అమలు పర్చిన రోజునే నిజమైన గౌరవం లభిస్తోందని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్రఅధ్యక్షుడు సుంకెట అన్వేష్‌రెడ్డి అన్నారు. శనివారం కమ్మర్‌పల్లి మం డలపార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముగ్గు మేధావులు,రాజకీయనీతిజ్ఞులు దేశానికి అందించిన వారి సేవలకుగాను భారతరత్నఇచ్చి గౌరవించుకోవడం మంచి పరిణామం అన్నారు. అయితే వ్యవసాయరంగంలో అనేక పరిశోధనలు, సమీక్షలు చేసి విపత్తు సమయాల్లో రైతును ఆదుకొనే పద్ధతులను వివరిస్తూ స్వామినాథన్ చేసిన సిఫార్‌లను కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో అమలుచేస్తామన్న హమీలు విస్మరించిందని విమర్శించారు. హరితవిప్లవ పితామహుడు ఎంఎస్. స్వామినాథన్‌కు భారతరత్న ఇచ్చి చేతులు దులుపుకోవడంకాదు ఆయన చేసిన సిఫారస్‌లను అమలుచేసిన రోజునే ఆయనకు ఇచ్చిన భారతరత్నకు బిరుదుకు సార్థకత లభిస్తోందన్నారు. ఆయన చేసిన సిఫారస్‌లమేరకురైతులకు మద్దతుధరను చట్టబద్ధత చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఎర్రజొన్న రైతులకు న్యాయం జరిగేలా చూడాలి..

ఈ ప్రాంతంలో రైతులు పండించిన ఎర్రజొన్నపంట కోతలు ప్రారంభమయ్యాయి. మోర్తాడ్, వేల్పూర్ తదితర గ్రామాల్లో కోతలు 70 నుంచి 80 శాతం పూర్తయ్యాయి. అయితే ఎప్పటిమాదిరే వ్యాపారుల బుద్ధి మాత్రం మానలేదు. వ్యాపారులంత సిండికేట్‌గా మారి మొదట్లో ధరలు పెంచి క్రమంగా ధరలను తగ్గిస్తూ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అయితే రైతుల అవసరాలను ఆసరాగా తీసుకుని ధరలు తగ్గిస్తూ లాభాలు పొందాలని చూస్తున్నారని రైతులు మాత్రం తొందరపడి వారి ఉచ్చులో పడకూడదని అన్నారు. అయితే రైతులను నట్టేట ముంచడానికి చూస్తున్న వ్యాపారులను జిల్లా కలెక్టర్ పిలిపించి మాట్లాడి రైతులకు తగు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు సుంకెట రవి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పడిగెల ప్రవీన్, మండలకిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోనగిరి భాస్కర్, రైతులు పాలెపు నర్సయ్య, రేవతి గంగాధర్, సుంకెట బుచ్చన్న, శ్రీనివాస్, ప్రతాప్, సూరస్వామి, నర్సారెడ్డి, నల్లగణేస్ గుప్త పాల్గొన్నారు.

జాతీయ ఐక్యత మహాసభలను జయప్రదం చేయాలి

● సీపీఐ ఎంఎల్, ప్రజాపంథ నాయకులు



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 10: భారత దేశంలో 14 రాష్ట్రాల్లో విస్తరించి పీసీసీ (సీపీఐ) ఎంఎల్, ప్రజాపంథ, సీపీఐ ఎంఎల్ రివల్యూషనరీ, ఇన్సియేటివ్ మూడు విప్లవ కమ్యూనిస్ట్ పార్టీల విలీనమైన సీపీఐఎంఎల్ మాస్ లైన్ పార్టీగా ఏర్పాడుతున్న సందర్భంగా 2024 మార్చి 3,4,5 తేదీల్లో ఖమ్మంలో జరిగే ఐక్యత జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథ డివిజన్ కార్యదర్శి వెంకన్న పిలుపునిచ్చారు. ఈసందర్భంగా పోస్టర్‌లను కమ్యూనిస్ట్ ప్రతినిధులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత విప్లవోద్యమం అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటుందన్నారు. మారిన పరిస్థితులను సరిగ్గా అంచనా వేసుకోలేక పోయిందన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశపెట్టుబడిదారి విధా నం విసిరే సవాళ్లను అధిగమించడానికి కమ్యూనిస్ట్ విప్లవోద్యమం సైతం మార్పులు చేసుకో వాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథ కార్యదర్శి మురళి, గంట రాజేందర్, మోహన్ రాందాస్, సాయిబాబా, గంగాధర్, సాయిలు, లక్ష్మీ, సుజాత, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

మార్చి 3న జిల్లా పద్మశాలి సంఘం ఎన్నికలు

పెద్దబజార్, ఫిబ్రవరి10: మార్చి 3న జిల్లా పద్మశాలి సంఘం ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు దీకొండ యాదగిరి అన్నారు. శనివారం నగరంలోని పద్మశాలీ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా పద్మశాలి సంఘం సలహాదారుడిగా డాక్టర్ సత్యనారా యణను ఎన్నికల అధికారిగా నియమించినట్లు చెప్పారు. అధ్యక్షకార్యదర్శులతో పాటు 21పదవులకు ఎన్నికలు జరుపుతామన్నారు. ఈనెల 14నుంచి 16వరకు నామినేషన్ల స్వీకరణ, 17న స్క్రూటీని, 18నుంచి 19వరకు ఉపసంహరణ ఉంటుందన్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్న వారు ఎన్నికల అధికారి డాక్టర్ సత్యనారాయణకు నామినేషన్ పత్రాలను సమర్పించాలన్నారు. జిల్లాలోని పద్మశాలి సంఘ సభ్యుడు తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. ఈసమావేశంలో సంఘ ప్రధానకార్యదర్శి పులుగం హన్మండ్లు, గురుచరణ్, గుడ్లభూమేశ్వర్, దేవిదాస్, గంగాదాస్ తదితరులు పాల్గొన్నారు.

'నులిపురుగుల వల్ల పిల్లల ఎదుగుదల ఉండదు'

పెద్దబజార్, ఫిబ్రవరి 10:నులిపురుగుల వల్ల పిల్లల్లో ఎదుగుదల ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే ప్రజా ఆరోగ్య సమస్య ఏర్పడుతోందని డీఎం హెచ్‌వో డాక్టర్ సుదర్శనం అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని డీఎం హెచ్‌వో కార్యాలయంలో నులిపురుగుల నివారణ దినోత్స వాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు నులిపు రుగుల బారిన పడకుండా ప్రభు త్వాలు నివారణ చర్య లు చేపడుతున్నా యన్నారు. పిల్లల్లో రక్తహీనత, పోషకాహారం లోపం కలిగిస్తుం దన్నారు. ఆయా రాష్ట్రాల్లో, జిల్లాలో పాఠశాలలో, అంగన్ వాడీల్లో చిన్నారులకు నులి పురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు అందిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఏవో, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల కిడ్నాప్ కేసులో ఇద్దరి అరెస్టు

రుద్రూరు, ఫిబ్రవరి 10: చిన్నారుల కిడ్నాప్ కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన సంఘటన రుద్రూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సెప్టెంబరు నెలలో రుద్రూరు మండలం అక్బర్‌నగర్ డబుల్ బెడ్ రూమ్‌లో ఉండే గోసం దుర్గవ్వ, ఆమె కొడుకు గోసం కాశీరాం (3 నెలలు) కనపడటం లేదని పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఈ కేసు దర్యాప్తులో ఉండగా గోసం దుర్గవ్వ యొక్క శవం మహారాష్ట్ర బిలోలి శివారులో లభించింది. కాని కొడుకు కాశీరాం ఆచూకీ లభించలేదు. ఈకేసు దర్యాప్తు చేస్తుండగా పెంటఖుర్దు గ్రామానికి చెందిన ద్యవన సాయమ్మ, బోధన్ పాండు ఫారంకు చెందిన దూళిగి సాయిలు ఇద్దరు కలిసి డబ్బుల కొరకు దుర్గవ్వను, ఆమె భర్త సాయిలును నమ్మించి మహారాష్ట్ర వైపు తీసుకెళ్లి అక్కడ మద్యం తాగించి దుర్గవ్వను చంపి ఆమె దగ్గర నుంచి కొడుకును కిడ్నాప్ చేసుకుని తీసుకుని వెళ్లి హైదరాబాద్‌కు చెందిన వ్యక్తికి లక్ష రూపాయలకు అమ్మారని, ఆ తరువాత ఫిబ్రవరి 4న నిజామాబాద్ రూరల్ స్టేషన్ పరిధిలో కూడా సుమారు ఒకటిన్నర వయసు ఉన్న గణేష్ అనే పిల్లవాడిని కూడా కిడ్నాప్ చేసి హైదరాబాద్‌కు చెం దిన అదే వ్యక్తికి లక్ష రూపాయల కొరకు అమ్మార న్నారు. ఈఇద్దరు నిందితులను శనివారం రుద్రూరు సీఐ జయేష్‌రెడ్డి, రుద్రూరు ఎస్‌ఐ మహేందర్ పట్టుకుని విచా రిం చగా నేరాలను ఒప్పుకోవడంతో వారిని అరెస్టు చేసి కోర్టుకు తరలించామన్నారు. కిడ్నాప్ అయిన పిల్లల ఆచూకీ కొరకై స్పెషల్ టీమ్‌ను ఏర్పాటు చేశామన్నారు.



సాయమ్మ, ధూళిగి సాయిలు

బాధిత కుటుంబ సభ్యులకు ఎల్‌వోసీ అందజేత

మోర్తాడ్, ఫిబ్రవరి10: మండలంలోని సుంకెట్ గ్రామానికి చెందిన నర్సు అనే మహిళకు శాస్త్రచికిత్స కోసం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కుమార్ రూ.లక్ష ఎల్‌వోసిని కుటుంబ సభ్యులకు అందజేశారు. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో మోకాలి శాస్త్రచికిత్స కోసం చేరిన నర్సుకు ఎక్కువ మొత్తంలో ఖర్చు కావడంతో కుటుంబ సభ్యులు ముత్యాల్ సునీల్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులు సునీల్‌కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

కందకుర్తిలో బంగారం చోరీ

రెంజల్,ఫిబ్రవరి10: మండలంలోని కందకుర్తి గ్రామానికి చెందిన ఆకుల గంగామణి అనే మహిళకు చెందిన మూడు తులాల బంగారం అపహరణ గురైందని ఎస్‌ఐ ఉదయ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కందకుర్తి గ్రామానికి చెందిన ఆకుల గంగామణి ఉదయం వేళ పెళ్లికి వెళ్లేందుకు బంగారాన్ని బయటకు తీసిందని, అంతలో పాలు పోసేందుకు వచ్చిన వ్యక్తి పాలు పోసి వెళ్లడంతో పాలను ఇంట్లోకి తీసుకెళ్లి తిరిగి వచ్చే సరికి బంగారం అపహరణ గురవ్వడంతో పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి బోధన్ రూరల్ సీఐ నరేష్ క్లూస్ టీమ్‌తో తనిఖీలు చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. బాధితురాలు ఆకుల గంగామణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్‌ఐ ఉదయ్ కుమార్ తెలిపారు.

'ఆరోపణలు చేయడం కాదు నిరూపించాలి'

సిరికొండ ఫిబ్రవరి 10:పీఏసీఎస్ చైర్మన్‌పై అవినీతి ఆరోపణలు చేయడం కాదు వాటిని నిరూపించాలని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు తోట రాజన్న కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరారు.సిరికొండ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో తూంపల్లి పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు అబ్బాస్,కొండూర్ మాజీ సర్పంచ్ నర్సారెడ్డితో కలిసి తోటరాజన్న మాట్లాడారు. సిరికొండ పీఏసీఎస్ అధ్యక్షుడు గంగారెడ్డిపై కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని, వారు మాట్లాడిన విషయాల్ని అబూతకల్పనలన్నారు

పోయిన సెల్‌ఫోన్ అప్పగింత

మోపాల్, ఫిబ్రవరి 10 :మండలంలోని నర్సింగ్‌పల్లి ఇందూరు తిరుమల తిరుపతి ఆలయ సమీపంలో పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను బాధితులకు శనివారం ఎస్‌ఐ గంగాధర్ అప్పగించారు.సిరికొండ మండలం గడ్కోల్ గ్రామానికి చెందిన రజిత గత ఏడాది మార్చి 15వ తేదీన సెల్‌ఫోన్ పోగొట్టుకుంది. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.శనివారం పోలీ సు స్టేషన్ సిబ్బంది కే.జ్యోస్న, రవితేజలు చాకచక్యంగా సెల్‌ఫోన్‌ను గుర్తి ంచి దానిని స్వాధీనం చేసుకున్నారు.ఎస్‌ఐగంగాధర్ బాధితులకు అప్పగించారు.

పెళ్లిరోజే మృత్యు ఒడిలోకి..

● భిక్కనూరు వద్ద రోడ్డు ప్రమాదం ● భార్య మృతి, భర్తకు గాయాలు



ప్రమాదస్థలంలో కుటుంబ సభ్యులు, మృతురాలు నవ్య (ఫైల్)

భిక్కనూరు, ఫిబ్రవరి 10: పెళ్లిరోజును ఎంతో సందడిగా, ఆనందంగా జరుపుకుందామని ఎన్నో ఆశలతో ఉదయాన్నే లేచి శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయంలో దంపతులు ఇద్దరు ప్రత్యేక పూజలు చేసి సిద్దిపేట జిల్లా కూడవెళ్లికి వెళ్లి శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని తిరిగి పెళ్లిరోజు వేడుకలను చేసుకోవడానికి తిరిగి ఇంటికి వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగి భార్య మృతిచెందగా, భర్తకు తీవ్ర గాయాలైన సంఘటన భిక్కనూరు మండలకేంద్రంలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. భిక్కనూరు ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం భిక్కనూరుకు చెందిన జేపీ స్వామిగౌడ్- నవ్య దంపతులు. వీరు భిక్కనూరు శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయంలో పూజారిగా కొనసాగుతున్నారు. పెళ్లిరోజు కావడంతో శుక్రవారం రాత్రే తెల్లవారుజమున లేచి ఏమేమి చేయాలో నిర్ణయించుకున్నారు. ఆప్రకారమే ఉదయాన్నే లేచి నిత్యం వారు కొలిచే ఇంటి దైవం శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తన ద్విచక్రవాహనంపై సిద్దిపేట జిల్లా కూడవెళ్లికి వెళ్లి శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. తిరిగి ఇంటికి వస్తుండగా భిక్కనూరు చర్చి చౌరస్తా వద్ద 44వ జాతీయరహదారిపై రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుంచి కామారెడ్డి వైపు వెళ్తున్న కారు ఢీకొనడంతో నవ్య(41) అక్కడిక్కడే మృతిచెందగా, స్వామిగౌడ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, స్నేహితులు పెద్దఎత్తున చర్చి చౌరస్తా వద్దకు చేరుకుని బోరున విలపించారు. ఈ మేరకు భిక్కనూరు ఎస్సై సాయికుమార్ సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని గాయపడిన స్వామిగౌడ్‌ను కామారెడ్డికి ఆసుపత్రికి 108 వాహనంలో తరలించగా, నవ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా రోడ్డు ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై పెద్దఎత్తున ట్రాఫిక్ నిలిపోవడంతో పోలీసులు పునరుద్ధరించారు. మృతుడికి ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు.



బూర్గుపల్లిలో చేద బావిని ఆశ్రయించిన గ్రామస్థులు

పెద్దకొడప్‌గల్‌లో నిలిచిపోయిన నీటి సరఫరా

పెద్ద కొడప్‌గల్, ఫిబ్రవరి 10: మండలంలో వేసవి కాలం ప్రారంభానికి ముందే తాగు నీటి సమస్యతో గ్రామాలు కొట్టుమిట్టాడుతున్నాయి. మండలంలోని 8 గ్రామాలైన బూర్గుపల్లి, రతన్‌సింగ్ తండా, టికారం తండా, సముందర్ తండా, చిన్న దేవీసింగ్ తండా, పెద్ద దేవిసింగ్ తండా, మన్సూరాం తండా, సీతారాం తండాలకు తాగునీరు నిలిచిపోయింది. ఈ గ్రామాలన్నింటికీ నీరు సరఫరా చేసే ప్రధాన పైప్‌లైన్ లీకేజీ పడటంతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈ విషయం గురించి మిషన్ భగీరథ డీఈ కౌషిక్ వివరణ కోరగా గత 5 రోజుల కిందట పంట చేనులో పైపులైన్‌పై ఒకరు బోరు వేయడంతో పైపులైన్ ధ్వంసం అయిందని, పైపులైన్ మరమ్మతులు పూర్తయ్యాయని ఆదివారం ఉదయం నుంచి గ్రామాలకు నీటి సరఫరా పునరుద్ధరణ చేస్తామని తెలిపారు.

మల్టీ జనరేషన్ పార్కు ఎంట్రీ ఫీజు రూ.10

బాన్సువాడ టౌన్, ఫిబ్రవరి 10: పట్టణంలోని కల్కి చెరువు కట్ట కింద నూతనంగా నిర్మించిన పీఎస్ఆర్ మల్టీ జనరేషన్, చిల్డ్రన్స్ పార్కులలో ఈ నెల 12 నుంచి ఎంట్రీ ఫీజు రూ.10 తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ రమేష్ తెలిపారు. పార్కు నిర్వహణ నిమిత్తం నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని పార్కు అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

పుకార్లను నమ్మొద్దు

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 10: గత నాలుగైదు రోజుల నుంచి చుట్టుపక్కల పట్టణాల్లో చిన్నపిల్లలు ఎత్తుకు వెళ్లే ముఠాలు తిరుగుతున్నాయనే పుకార్లు నమ్మవద్దని సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. శనివారం కామారెడ్డి పెద్దబజార్‌లో తాడ్వాయి మండలానికి చెందిన బక్కోళ్ల భూమయ్య కిసరి రాజవ్వలు కూలి పని చేసుకోవడానికి వచ్చారని తెలిపారు. వారు దారి మరిచిపోయి కామారెడ్డి పెద్దబజార్‌కు వెళ్లి తాడ్వాయికి వెళ్లే మార్గం గురించి విచారిస్తున్న సమయంలో పిల్లల్ని ఎత్తుకెళ్లడానికి వచ్చారని భావించి చుట్టుపక్కల ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో విచారణ చేశామని తెలిపారు. విచారణలో వారు నిజంగానే కూలి పని చేసుకుని జీవించేవాళ్లని పిల్లల్ని ఎత్తుకుని పోయేవాళ్లు కాదని తేలిందని అన్నారు. ప్రజలు ఎవరూ కూడా భయభ్రాంతులకు గురి కావాల్సిన అవసరంలేదని పుకార్లు నమ్మవద్దని ఏ చిన్న అనుమానం ఉన్న 100కు డయల్ చేసి తెలియజేయాలని సూచించారు.



నర్సరీలో మొక్కలను పరిశీలిస్తున్న అధికారులు

నర్సరీ పనులను వేగవంతం చేయండి

పెద్ద కొడప్‌గల్, ఫిబ్రవరి 10: మండల పరిధిలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహణ చేస్తున్న నర్సరీ పనులను వేగవంతం చేయాలని ఎంపీవో సూర్యకాంత్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. శనివారం మండలంలోని బూర్గుపల్లి, సముందర్‌తండా గ్రామాల పరిధిలో గల నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీవో మాట్లాడుతూ రానున్న వర్షా కాలంలో వివిధ గ్రామాల్లో మొక్కలు నాటే లక్ష్యంగా నర్సరీలు ఏర్పాటు చేస్తున్నందున పనులు వేగవంతం చేయాలని కార్యదర్శులకు సూచించారు. దీంతో పాటుగానే నర్సరీలో పెంచుతున్న మొక్కలలో గడ్డి లేకుండా చూడాలని, మొక్కలకు నీరు సరియైన సమయంలో అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ విఠల్, పంచాచతీ కార్యదర్శులు సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 10: కామారెడ్డి పట్టణంలోని పాంచ్ చౌరస్తాలో నివాసం ఉండే హనుమన్ల బాలమణి అనే మహిళ ఇంట్లో నుంచి చెప్పకుండా వెళ్లిపోయిందని సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆస్తి విషయంలో కుటుంబీకులతో గొడవ జరగడంతో ఎవరికి చెప్పకుండా శనివారం ఉదయం 10 గంటలకు బయటకు వెళ్లి తిరిగి రాలేదని చుట్టుపక్కల వెతికినా ఎలాంటి సమాచారం లేకపోవడంతో ఆమె కొడుకు రాము పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఉరేసుకుని యువకుడి మృతి

సదాశివనగర్, ఫిబ్రవరి 10: మండల కేంద్రానికి రాంబాలు సందీప్ (29) ఉరేసుకుని మృతి చెందినట్లు ఎస్ఐ రాజు తెలిపారు. శనివారం భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో క్షణికావేశంలో సందీప్ ఇంట్లోకి వెళ్లి దూలానికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. స్థానికులు తలుపులు పగలగొట్టి చూడగా కొన ఊపిరితో ఉండడం గమనించి కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యలోనే మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు. మృతుడి భార్య రచన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసు నమోదు

ట్రాన్స్‌పోర్ట్ అధికారి వాణి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్టీవో వాణి

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 10: మైనర్లు వాహనాలు నడిపితే వాహన యజమాని, వారి తల్లిదండ్రులపై కూడా కేసు నమోదు చేస్తామని కామారెడ్డి ట్రాన్స్‌పోర్ట్ అధికారి వాణి అన్నారు. శనివారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ముత్యపు రావులు ఫంక్షన్‌హాల్‌లో పోలీసు శాఖ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ప్రజలకు, యువతకు, డ్రైవర్లకు అవగాహన, అదే విధంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్టీవో వాణి మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరికి లైసెన్స్, హెల్మెట్, వాహన ఇన్సూరెన్స్, పొల్యూషన్ తప్పనిసరి అని అదే విధంగా సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని, నిబంధనల ప్రకారం వాహనాలు నడిపితే ప్రమాదాల బారి నుంచి పడకుండా జాగ్రత్తగా ఉంటారని, రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారికి ఇన్సూరెన్స్ ఉంటే వారి కుటుంబ సభ్యులకు బీమా వర్తిస్తుందని, ఇన్సూరెన్స్ లైసెన్స్ లేకుంటే ఎలాంటి బీమా వర్తించదని, ప్రతి ఒక్కరూ ఇంట్లో నుంచి బయటకు వెళ్లే సమయంలో పాద రక్షలు ఎలా వేసుకుంటారో అదే విధంగా హెల్మెట్ కూడా ధరించాలని గుర్తు ఉంచుకోవాలని ఆమె అన్నారు. యువత పరిమిత స్పీడ్ మించి వెళ్లకూడదని, ఒక లక్ష్యాన్ని ఎంచుకుని మంచిగా చదివి ఉన్నత స్థానానికి ఎదిగి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో ప్రభాకర్, డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ రవీందర్ నాయక్, ఎస్ఐ బొజ్జ మహేష్, ఎంవీఐ పాల్గొన్నారు.

హత్య కేసును ఛేదించిన పోలీసులు

● హత్య కేసులో ఒకరి రిమాండ్



హత్య కేసు వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ

లింగంపేట, ఫిబ్రవరి 10 : లింగంపేట మండల కేంద్రంలోని శెట్పల్లిసంగారెడ్డిలో గత సంవత్సరం అక్టోబరు 11న హత్యకు గురైన మద్దెల కమలమ్మ (72) హత్య కేసు ను ఛేదించిన పోలీసులు ఒకరిని శనివారం నిందితున్ని రిమాండ్‌కు తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి. శెట్పల్లి సంగారెడ్డికి చెందిన కమలమ్మ తన ఇంట్లో ఒంటరిగా నివసిస్తోంది. ఆమె ఒంటిపై ఉన్న బంగారంపై కన్నేసి ఆమె ఇంట్లోకి చొరబడి ఆమెను హత్య చేసి ఆమె మెడలోని 15గ్రాముల గొలుసు, 2 గ్రాముల కమ్మలను దోచుకొని పోయినట్లు హైదరాబాద్‌లో ఉంటున్న ఆమె కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఇట్టి కేసును ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ కేసు నమోదు చేసుకున్నారు. అనుమానంగా ఉన్న పర్కాల రాజు కోసం పోలీసులు గాలించగా రాజు పరారీలో ఉన్నట్లు తెలిసింది. సీఐ రవీందర్ నాయక్, ఎస్సై చైతన్యకుమార్‌ల ఆధ్వర్యంలో టీంగా ఏర్పడి ఉదయం 10గంటల సమయంలో శెట్పల్లి ఎక్స్‌రోడ్ వద్ద పర్కాల రాజును పట్టుకుని విచారించగా డబ్బుల కోసం ఆమె ఒంటిపై ఉన్న బంగారం దొంగిలించేందుకు అర్ధరాత్రి రహస్యంగా ఆమె ఇంట్లోకి చొరబడి ఆమెను చంపి బంగారం దోచుకున్నట్లు తాను చేసిన నేరాన్ని ఒప్పుకున్నట్లు డీఎస్పీ తెలిపాడు. రాజును అరెస్టు చేసి ఎల్లారెడ్డి కోర్టులో రిమాండ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఇట్టి కేసులో చాకచక్యంగా వ్యవహరించిన ఎల్లారెడ్డి సీఐ రవీందర్‌నాయక్, ఎస్సై చైతన్యకుమార్‌రెడ్డి, పీసీలు రాజు, లిక్యా నాయక్‌లను అభినందించారు.

దళిత మహిళపై జరిగిన దాడి హేయమైన చర్య

● ఎంత మంది నిందితులు ఉన్నా కఠినంగా శిక్షించాలి ● బాధిత మహిళకు ప్రభుత్వం తరపున న్యాయం జరిగేలా చూస్తాం: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య

కామారెడ్డి టౌన్, ఫిబ్రవరి 10: కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలోని దళితమహిళపై జరిగిన దాడి హేయమైన చర్యని, నిందితులు ప్రవర్తించిన తీరు సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునేలా ఉందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బకి వెంకటయ్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఇటీవల రామారెడ్డి మండలం ఇసన్నపల్లి గ్రామంలో దళితమహిళపై జరిగిన దాడిని తెలుసుకుని పోలీసు అధికారులతో మాట్లాడడమేకాకుండా బాధిత మహిళను పరామర్శించి జరిగిన సంఘటనపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితమహిళపై విచక్షణ రహితంగా దాడిచేయడమే కాకుండా ఆమెను వివస్త్రను చేసిన నిందితులు ఎంతమంది ఉన్న వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. దాడి జరిగిన సమయంలో ఆమెను భయభ్రాంతులకు గురిచేయడం, ఆమెకు ఎవరు అండగా లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదుసైతం చేయలేదని తెలిపారు. సదరు మహిళకు ఎవరు లేరని అన్ని దళితసంఘాలు ఆమెకు అండగా నిలవాలని సూచించారు. బాధిత మహిళకు ప్రభుత్వం తరపున అన్ని సౌకర్యాలు కల్పించి ఆమెకు తగిన న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు.స్వాతంత్రం వచ్చి ఇన్ని ఏండ్లు అవుతున్న, సమాజం రోజురోజుకు కొత్తపుంతలు తొక్కుతున్న సమయంలో భేషజాలు చూపించి దళితులను అణగదొక్కాలని చూడడం సిగ్గుచేటని అన్నారు. రామారెడ్డిమండలంలో జరిగిన సంఘటన ఇంకెప్పుడు జరగకుండా పోలీసులు బాధితురాలికి తగిన న్యాయం చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్పీవైస్‌చైర్మన్ ప్రేమ్‌కుమార్, ఎంఆర్‌పీఎస్‌నాయకుడు భాగయ్య, కొత్తపల్లి మల్లయ్య,ఆకుల బాబు, లక్ష్మీ, గంగయ్య, లత, లలిత తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే పోచారం

ఘనంగా ఎమ్మెల్యే పోచారం జన్మదిన వేడుకలు

బాన్సువాడ టౌన్/బాన్సువాడ/నసురుల్లాబాద్, ఫిబ్రవరి 10: మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కేక్ కట్ చేసి కలిసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి దాతలను అభినందించారు. రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఉమ్మడి జిల్లాల డీసీసీబీ ఛైర్మెన్ పోచారం భాస్కర్‌రెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ఆయన విచ్చేసి రక్తదాతలను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మెన్ పోచారం భాస్కర్‌రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దుద్దాల అంజిరెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్‌జంగం గంగాధర్, ఉన్నారు. అలాగే మండలంలోని నెమలి సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డితో కలిసి బీఆర్ఎస్ నాయకులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ విఠల్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెరిక శ్రీనివాస్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు

దోమకొండ, ఫిబ్రవరి 10: మండలంలోని సీతారాంపల్లి కస్తూర్బాగాంధీ పాఠశాలలో శనివారం విద్యార్థులకు అనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సుధాకర్‌గౌడ్ మాట్లాడుతూ పాఠశాలలో 8వ తరగతి నుంచి సెకండియర్ విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు చేసినట్లు తెలిపారు. మొత్తం 244 విద్యార్థులకు పరీక్షలు చేయడం జరిగిందని అవసరమైన విద్యార్థులకు మందులు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యురాలు సువర్ణ, ఫీర్మాసిస్ట్ రంజిత్ కుమార్, ఏఎన్ఎంలు విజయలక్ష్మీ, మమత పాల్గొన్నారు.

దోమకొండ ఎస్సైగా గణేష్

దోమకొండ, ఫిబ్రవరి 10: దోమకొండ ఎస్సైగా గణేష్ శనివారం బాధ్యతలు తీసుకున్నారు. ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన గణేష్ సాధారణ బదిలీల్లో భాగంగా దోమకొండకు వచ్చారు. ఇక్కడ ఎస్సైగా ఆరునెలలు పాటు విధులు నిర్వహించిన మురళి బదిలిపై వెళ్లారు.

గ్రామాలను శుభ్రంగా ఉంచాలి

● ఎంపీడీవో భానుప్రకాష్

బీర్కూర్, ఫిబ్రవరి10: మండలంలోని గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని ఎంపీడీవో భానుప్రకాష్ అన్నారు. శనివారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో కొనసాగుతున్న పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య వారోత్సవాలలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు, పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో భక్తుల పూజలు

బీర్కూర్, ఫిబ్రవరి 10: బీర్కూర్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామ సమీపంలోని తెలంగాణ తిరుమల దేవస్థానంలో కొలువుదీరిన కలియుగ దైవం వేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు శనివారం భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి తరలివచ్చి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమ నిర్వహణ కోసం పలువురు భక్తులు విరాళాలు అందజేశారు. ఆలయ సన్నిధిలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

ద్యాప లక్ష్మి W/o. మల్లేషం. H.No.8-18/8, దేవునిపల్లి, కామారెడ్డి పట్టణం జిల్లా. నాయొక్క ఓపెన్ ప్లాట్ సేల్‌డీడ్ నెం. 1769/2016 SRO రామాయంపేట నందు గలది కామారెడ్డి కొత్త బస్టాండు నుండి పాత బస్టాండుకు వెళ్లుచున్న సమయంలో పోయినది. దొరికినవారు అందించండి. సెల్: 9912332821



పాఠశాలను పరిశీలిస్తున్న జడ్పీటీసీ

కస్తూర్బా గాంధీ పాఠశాల పరిశీలన

రామారెడ్డి, ఫిబ్రవరి 10: మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను జడ్పీటీసీ నారెడ్డిమోహన్‌రెడ్డి శనివారం పరిశీలించారు. పాఠశాలలోని వసతి గృహంలో కిటికీలకు జాలీలు లేకపోవడం విడ్డూరమని అన్నారు. కోతులు లోపలికి రావడంతో విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. మరుగుదొడ్లు అధ్వానస్థితిలో ఉన్నాయని విద్యార్థులు ఆడుకునేందుకు ఎలాంటి వసతులు లేవని తెలిపారు. హాస్టల్లో నాణ్యమైన భోజనాన్ని పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు కిషన్, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పదోతరగతి విద్యార్థులకు అల్పాహారం

మాచారెడ్డి, ఫిబ్రవరి 10: పాల్వంచ మండలంలోని పరిద్‌పేట్ గ్రామంలో గల ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు వైస్ ఎంపీపీ జీడిపల్లి నరసింహారెడ్డి అల్పాహారం అందజేశారు. ప్రతీరోజు విద్యార్థులకు అల్పాహారం రోజు తప్పించి రోజు ఉడకబెట్టిన గుడ్డును వైస్ ఎంపీపీ సొంతడబ్బులతో ముందుకు వచ్చి పరీక్షలు పూర్తయ్యేవరకు ఎంత ఖర్చవుతుందో అంతమొత్తం డబ్బులను పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. దీంతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు వైఎస్ ఎంపీపీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామ్, మనోహర్‌రావు, ఉపాధ్యాయులు గ్రామస్థులు గంగారెడ్డి, వెంకటరాములు, పాల్గొన్నారు.

గ్రామాల్లో కొనసాగుతున్న పారిశుధ్య పనులు

రాజంపేట, ఫిబ్రవరి 10: రాజంపేట మండల కేంద్రంతో పాటు గ్రామాలలో శనివారం పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు స్పెషల్ అధికారి ఎంపీడీవో బాలకిషన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లు, మురికికాలువలు శుభ్రపరచడం శానిటేషన్ చేయడం, ఎల్‌పీజీ గ్యాస్ సరైన వినియోగదారుల వెరిఫికేషన్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ 14 వరకు ఈ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన పలువురు బీఆర్ఎస్ నాయకులు

కామారెడ్డిటౌన్, ఫిబ్రవరి 10: కామారెడ్డిలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు శనివారం ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. బీఆర్ఎస్ కౌన్సిలర్ కాళ్ల రాజమణి భర్త కాళ్ల గణేష్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మసూద్ కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న పలు సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్ పార్టీలోంచి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు.

ప్రాథమిక పాఠశాలలో 'గావ్‌చలో అభియాన్'

రాజంపేట, ఫిబ్రవరి 10: మండలంలోని పొందుర్తి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో శనివారం గావ్‌చలో అభియాన్ కార్యక్రమం నిర్వహించినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు గంగారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో పాఠశాలలో ఉన్న సమస్యలను ఉపాధ్యాయులతో విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ఉజ్వలగ్యాస్ లబ్దిదారులకు వివిధ కేంద్ర పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి శ్రీనివాస్, బీజేవైయం అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, గ్రామాలకు సంబంధించిన నాయకులు రమేష్, నర్సింలు, మనోహర్, రాము,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

స్థలం కేటాయించాలని తహసీల్దార్‌కు వినతి

గాంధారి, ఫిబ్రవరి 10: మండలకేంద్రంలోని శ్రీరాముని ఆలయం ముందు గల 1005 సర్వేనంబర్ స్థలాన్ని క్రీడా ప్రాంగణం, శ్రీరాముని కళ్యాణ ఉత్సవానికి కేటాయించాలని గ్రామస్థులు తహసీల్దార్ జానకికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాముని ఆలయం ముందుగల డబుల్‌బెడ్ రూం ఇండ్లకు స్థలం అనుకులంగా లేదని అందరికి ఉపయోగపడేలా క్రీడా ప్రాంగణంతోపాటు కళ్యాణోత్సవానికి స్థలాన్ని ఉంచాలని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవ్, ఎంపీటీసీలు తూర్పురాజు, బాలరాజు,వీడీసీ అధ్యక్షుడు మల్లేష్‌యాదవ్, బండిరాజు, మహేష్, సురేష్, సాయిలు,రామస్వామి, కాంతు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పప్పుదినుసుల ఉత్పత్తికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

తాడ్వాయి, ఫిబ్రవరి10: పప్పుదినుసుల ఉత్పత్తికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం విద్యార్థులు తెలిపారు. తాడ్వాయి మండల కేంద్రంలోని రైతువేదికలో శనివారం ప్రపంచ పప్పుదినుసుల దినోత్సవం సందర్భంగా పప్పుదినుసుల అవశ్యకతపై ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ పప్పుదినుసులు అన్ని రకాల పోషకాలు ఉంటాయని తెలిపారు. పప్పుదినుసుల పంటలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ సంజీవులు, వైస్ ఎంపీపీ నర్సింలు, ఉపసర్పంచ్ మనెమ్మ, వీడీసీ అధ్యక్షుడు రాజు, ప్రతినిధులు మహేందర్ రెడ్డి, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు

పెద్దకొడ ప్‌గల్, ఫిబ్రవరి10: పెద్దకొడప్‌గల్ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని శనివారం మండల కాంగ్రెస్ నాయకులు ఎస్సై కోనారెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి చెప్పులదండ వేసిన పోటోను ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి సోషల్ మీడియాలో వైరల్ చేశాడని తెలిపారు. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఎంపీపీ ఇలాంటి పని చేయడం సిగ్గు చేటని విమర్శించారు. రాష్ట్ర సీఎంపై ఇలాంటి పోస్టులు పెట్టిన ఎంపీపీపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశామని తెలిపారు. కార్యక్రమంలో నాగిరెడ్డి, చిప్ప మోహన్, సంజీవ్, మారుతి, విఠల్ తదితరులు పాల్గొన్నారు.



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అయ్యప్ప ఆలయంలో వసంత పంచమి వేడుకలకు తీర్మానం



మాట్లాడుతున్న అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 10 : ఎల్లారెడ్డి అయ్యప్ప ఆలయంలో ఈనెల 14వ తేది వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించాలని కమిటీ తీర్మానించింది. శనివారం కమిటీ అధ్యక్షుడు పద్మ శ్రీకాంత్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి వి.రాజేందర్‌నాథ్, ఆదాయ, వ్యయాలు చదివి వినిపించారు. ఆలయ శాశ్వత కమిటీ సభ్యత్వ రుసుము రూ.18 వేలుగా నిర్ణయించి తీర్మానించారు. అలాగే ఆలయ నిర్మాణం ప్రారంభం నుంచి 18 వేల కంటే ఎక్కువ శాతం చందాలు అందించిన ప్రతీ సభ్యుడు శాశ్వత సభ్యులుగా పరిగణింపబడతారని తీర్మానించారు. ఆలయం చుట్టూ బండల పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూస్తామన్నారు. ఆలయం వద్ద బాత్‌రూమ్‌ల నిర్మాణం చేపట్టాలని సభ్యులు కోరారు. ఈ సమావేశంలో కమిటీ గౌరవ అధ్యక్షుడు ముదిగొండ చంద్రం, ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి, కోశాధికారి ఈశ్వర్‌గౌడ్, సభ్యులు ప్రశాంత్‌గౌడ్, ఓర భీమయ్య, మురళి, నాగం సాయిబాబా, నవీన్, భూపాల్ పంతులు శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

దర్శన్	- హనుమాన్
శాంతి	- గుంటూరు కారం
ప్రియా 70	- ఈగల్, లాల్ సలాం
ప్రియా 35	- యాత్ర-2

బాన్సువాడ

మహేశ్వరి	- ఈగల్
వెంకటేశ్వర	- లాల్ సలామ్

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	100	160	180
వెన్‌కాబ్(కిలో)	:	100	180	210

